



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 19 జూన్ 2025


# స్థానిక పోరుకు సై!






● రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ ● పోటీకి ఆశావహుల ఏర్పాట్లు ● వేడెక్కనున్న రాజకీయం

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్న మంత్రుల ప్రకటనలతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. వచ్చేనెలలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉండడంతో ఆశావహులు ఓట్ల వేటలో పడ్డారు. బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపుతున్నవారు. తగినఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో అంతటా రాజకీయం వేడెక్కుతోంది.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( జూన్ 18 ): మిగతా 2లో

## గంజాయితో పట్టుబడ్డ డాక్టర్...

- 65 గ్రాముల గంజాయి పట్టుపడ్డ వైనం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం : సిఐ భీం కుమార్




మీడియాతో మాట్లాడుతున్న వికారాబాద్ సిఐ భీమ్ కుమార్

**వికారాబాద్ ,మేజర్ న్యూస్ (జూన్ 18):**
ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన డాక్టర్ కారులో గంజాయి లభించడంతో వికారాబాద్ పట్టణంలో కలకలం సృష్టించింది. పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి డాక్టర్ కారులో తనిఖీలు జరపగా పట్టుబడినట్లు తెలుస్తుంది. అయితే ఇందుకు సంబంధించి వికారాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్ తెలిపిన వివరాలు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం వికారాబాద్ పట్టణంలో సాధారణ తనిఖీలలో భాగంగా వాహనాల తనిఖీలు చేస్తుండగా ఓ ఫార్చునర్ టిఎస్ 10ఈఎస్ 8811నంబరు కలిగిన వాహనంలో 65 గ్రాముల గంజాయి దొరికింది. పోలీసులు వాహనాన్ని తనిఖీ చేస్తుండగా కారులో అనుమానాస్పదంగా ఒక బ్లాక్ కవర్ కనిపించడంతో దాన్ని వికారాబాద్ ఎస్సై పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు తెలిసింది. ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ భీమ్ కుమార్ తెలిపారు.

**-కొందరు వ్యక్తులు చేసిన కుట్రే..!**
అయితే ఇదిలా ఉండగా కొందరు వ్యక్తులు డాక్టర్ పై కుట్ర పన్ని ఇలాంటి కేసులో పథకం ప్రకారం ఇరికించారని వికారాబాద్ పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది.

వానాకాలం సాగుకు ముందే..
## రైతులకు భరోసా!

- మేడ్చల్ జిల్లాలో 4291 మందికి రూ.2.57 కోట్లు జమ
- కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జూన్,18):**
యాసంగి కన్నా ముందే రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తూ, వారి ముఖాల్లో ఆనందాన్ని చేకూర్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పేర్కొన్నారు. బుధవారం 'రైతు భరోసా' పథకం కింద జిల్లాలోని 4291 మంది రైతుల ఖాతాల్లో రూ.2.57 కోట్లు జమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... వానాకాలం సాగు ప్రారంభానికి ముందు రైతులకు ఆర్థిక భరోసా ఇవ్వడం ద్వారా ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతను చూపిస్తోందన్నారు. మిగతా 2లో

వారం రోజులలో ఏకశీల నగర్ ప్లాట్ల యజమానుల
## సమస్య పరిష్కారానికి కృషి చేస్తా...



లే అవుట్లో కూల్చివేతలను పరిశీలిస్తున్న కమిషనర్ రంగనాథ్.

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూన్ 18) : పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల ఏకశీల నగర్ లే అవుట్‌ను బుధవారం హైడ్రా కమిషన్ రంగనాథ్ సందర్శించి మిగతా 2లో

# స్థానిక పోరుకు సై!



మొదటిపేజీ తరువాయి...
పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం గతేడాది ఫిబ్రవరి ఒకటో తేదీతో ముగిసింది. అప్పటినుంచి పంచాయతీలలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. గతేడాది జూలైలో మండల, జిల్లా పరిషత్ల పాలకవర్గాల పదవీకాలం, ఈ ఏడాది జనవరిలో బల్దియాల పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. అవి కూడా ప్రత్యేకాధికారుల పాలనలోనే కొనసాగుతున్నాయి. పాలకవర్గాలు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోంది. పంచాయతీల్లో నిధులు లేక వీధిదీపాలు, తాగునీరు, ట్రాక్టర్ల నిర్వహణ వంటి వాటి కోసం పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి ఆసక్తి చూపినవారు.ఎన్నికల నిర్వహణను ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ రావడంతో నిరాశ చెందారు. తాజాగా మంత్రుల ప్రకటనతో వారిలో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. ఎలాగైనా పోటీ చేసి గెలుపొందాలన్న ఆరాటంతో ఎవరి ప్రయత్నాలు వారు మొదలుపెట్టారు.

★ మూడు పార్టీలకూ ప్రతిష్టాత్మకం.....
జిల్లాలో మూడు పార్టీలు బలంగా ఉన్నాయి.జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.నాలుగు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు లేకపోయినా బీఆర్ఎస్ సైతం బలంగానే ఉంది.బిజెపి కూడా ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ప్రయత్నం చేస్తున్నారు.ఆయా పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతిష్టాత్మకం కానున్నాయి. అధికార పార్టీ తమ వారిని గెలిపించుకునేందుకు సర్వశక్తులుఒడ్డ నుంది. ఇదే సమయంలో తమ సత్తా చాటడానికి బీఆర్ఎస్, బీజేపీ సైతం గట్టి ప్రయత్నాలు చేయనున్నాయి.

★ యంత్రాంగం ఎప్పుడో సిద్ధం...
ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసుకుంది. దీంతో ఎప్పుడు షెడ్యూల్ వచ్చినా వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉంది. అయితే షెడ్యూల్‌కు ముందు రిజర్వేషన్ల అంశం తేలాల్సి ఉంది.ఎవరికి ఎంత శాతం రిజర్వషన్లు అన్నది తేలితే అందుకు అనుగుణంగా అధికారులు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు.

★ యువతలో ఆసక్తి...
పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేయడానికి యువత ఎక్కువగా ఆసక్తిచూపుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీత పాటు ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీల గ్రామ స్థాయినేతలు ముఖ్యంగా యువకులు ఎన్నికల బరిలో దిగేందుకు రెడీ అయ్యారు. కొందరు ఇప్పటికే డబ్బులు కూడా సిద్ధం చేసుకున్నారు. మరికొందరు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. రిజర్వేషన్ల అంశం తేలితే రాజకీయ వేడి పెరుగుతుంది. పెద్ద పంచాయతీలు, వెంచర్లు ఎక్కువగా ఉండే గ్రామాల్లో ఎక్కువ మంది బరిలో దిగే అవకాశాలున్నాయి.

### వారం రోజులలో ఏకశీల నగర్ ప్లాట్ల యజమానుల

# సమస్య పరిష్కారానికి కృషి చేస్తా...

మొదటిపేజీ తరువాయి...
లే అవుట్‌ను పరిశీలించి ప్లాట్ యజమానుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏకశిలా నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లాట్ యజమా నులు అతను ఇండ్లు కట్టుకోనివ్వడం లేదని, కట్టుకుంటే రాత్రి రాత్రికి గుండాలతో కూల్చివేతలు చేస్తున్నారని, తమకు న్యాయ చేయాలంటూ కొన్ని నెలలుగా న్యాయ పోరాటం చేస్తూవస్తున్నారు. ఈ మేరకు అసోసియేషన్ సభ్యుల పిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ లే అవుట్ ను సందర్శి ంచి దొంగ చాటుగా రియల్ వ్యాపారికి సంబంధిం చిన కొంత మంది వ్యక్తులు జేసిబిల సహాయంతో రాత్రి రాత్రికి కూల్చివేసిన నిర్మాణాలను పరిశీలిం చారు. ఏకశీల నగర్ లే అవుట్ ను పరిశీలించి, ప్లాట్ల యజమాలు ఎదుర్కోంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ భూమి తమది అని చెపుకుంటున్న రియల్ వ్యాపారికి సంబంధించి వివరాలు అడిగినప్పుడు నదర్ వ్యాపారి పట్టాపాసు పుస్తకాలు రద్దు చేయడం జరిగిందని డిప్యూటి తహశీల్దార్ రాజేందర్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారులను సహితం పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వా రం రోజులలో ఇరు వర్గాల వాదనలు విన్న తర్వాత చర్యలు తీసుకుంటానని అసోసియేషన్ సభ్యులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



పాట్ల యజమానులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్.

వివిధ శాఖల అధికారులు, అసోసియేషన్ సభ్యులు చెరుకు శివారెడ్డి, అడ్వకేట్ జుబేర్ అక్రమ్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవాన్ని ఉత్సవంగా మార్చుకుందాం

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు యోగా చేయాలి: చంద్రా రెడ్డి

కీసర,మేజర్ న్యూస్ (జూన్ 18):
జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు సిద్ధమవుతున్నాయని బీజేపీ నాయకుడు, నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి చెప్పారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఆరోగ్య జీవితం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం మీడియాతో మాట్లాడుతూ, "యోగా భారత సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గత పదకొండు ఏళ్లుగా యోగాను విశ్వవ్యాప్తం చేసింది" అన్నారు.2014లో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినంగా ఐక్యరాజ్యస మితి ప్రకటించడమే ఇందుకు ఉదాహరణలని గుర్తు చేశారు. యోగాను ప్రతి ఒక్కరూ రోజువారి జీవితం లో భాగంగా మార్చుకోవాలని సూచించారు."శారీరకంగా, మానసికంగా బలంగా ఉండేందుకు యోగా ఎంతగానో దోహదపడుతుంది. ఇది మన దేశం నుంచి ప్రారంభమై ఇప్పుడు ప్రపంచం నలుమూలలకూ విస్తరించింది," అని చంద్రా రెడ్డి అన్నారు.జూన్ 21న నాగారంలో జరగనున్న యోగా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్యాన్ని సొంతం చేసుకో వాలన్నారు.



### వానాకాలం సాగుకు ముందే..

# రైతులకు భరోసా!

మొదటిపేజీ తరువాయి... "రైతుల భవిష్యత్తు మెరుగుపడేందుకు ముందస్తుగా నిధులు అందించడం మచ్చు తునకగా నిలుస్తుంది. వ్యవసాయ పెట్టుబడి భారం తగ్గించి, ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది" అని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా నిధులను రైతుల ఖాతాల్లోకి జమ చేస్తుందని పేర్కొన్నారు. వానాకాలం సాగు మొదలయ్యే నాటికి నిధులు అందడం రైతులకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో హుండి లెక్కింపు....

- రూ.4 లక్షల 47 వేల ఆదాయం
- చైర్మన్ నవీన్ చంద్ర రెడ్డి వెల్లడి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 18):**
తాండూర్ మండల వరిధిలోని కొత్లాపూర్ గ్రామ శివారులో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయంలో బుధవారం హుండి లేక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు చైర్మన్ నవీన్ చంద్రారెడ్డి పేర్కొన్నారు. మే నెల నుండి జూన్ 18న ఎరువాక పౌర్ణమి నెలరోజుల పాటు జాతర వైభవంగా కొనసాగింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటక ,మహారాష్ట్ర నుంచి భక్తులు అతిక సంఖ్యలో పాల్గొని మొక్కలను తీర్చుకున్నారు. నెల రోజుల పాటు భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు.వారి కోరికల మేరకు స్తోమతకు తగ్గట్లుగా హుండిలో కానుకలు సమర్పించారు.అధికారులు బుధవారం హుండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.హుండీ లెక్కింపులు నాలుగు లక్షల 50 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ నవీన్ చంద్ర రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు శేఖర్ గౌడ్,శాంతు కుమార్ డైరెక్టర్లు, బైండ్ల రాజు, లాలయ్య గౌడ్, లాల్య నాయక్, చెవిటి లక్ష్మి, ఈశ్వరమ్మ, పెద్దింటి శాంతప్ప,దేవాదాయ శాఖ ఈవో శేఖర్ గౌడ్, పాల్గొన్నారు.

# కేరీర్ డెవలప్మెంట్ సెంటర్‌తో విద్యార్థులలో మరింత నైపుణ్యత పెంపు

- కెపిఆర్ఐటి చైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



కెరీర్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ ప్రతాప్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూన్ 18) :
విద్యార్థులు మరింత నైపుణ్యత పెంపొందించుకొని లక్ష్యాలను చేరుకోవడానికి కేరీర్ డెవలప్మెంట్‌సెంటర్ (క్యాంపస్ కార్పోరేట్ కనెక్ట్) కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని కొమ్మూరి ప్రతప్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఘటకేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘణపూర్ కెపిఆర్ఐటి కళాశాలలో బుధవారం కేరీర్ డెవలప్మెంట్ సెంటర్ ను ఎంపిహెచ్ఏఎస్ఐఎస్ మేనేజింగ్ డైరెక్టర్, క్యాంపస్ హెడ్ జాషువ దావిద్ తో కలసి ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమలతో నేరుగా సంబంధాలు ఏర్పడే అవకాశాలతో పాటు ఉద్యోగ మేళాలు, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, క్యాంపస్ ప్లేస్మెంట్స్ వంటి అనేక అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని గుర్తు చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును మార్చుకోవడానికి ఇలాంటి కేరీర్ డెవలప్మెంట్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెపిఆర్ఐటి వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, స్ట్రాటజీ డైరెక్టర్ కొమ్మూరి దివ్యరెడ్డి, డైరెక్టర్ సుధీర్ ప్రేమ్ కుమార్, ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనాథ్ కాశ్యప్, కార్పోరేట్ రిలేషన్స్ డీన్ అనిష్ కె. శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో విజయం సాధించండి - కలెక్టర్ మిక్కిలినేని



విద్యార్థులని అడిగి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

## బాచుపల్లి, బౌరంపేట్ జడ్పీ హైస్కూళ్లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,18):** కృషి, పట్టుదల, క్రమశిక్షణే విజయానికి పునాది అని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి భవిష్యత్ లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు.

బుధవారం ఆయన బాచుపల్లి, బౌరంపేట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి పలు అంశాలపై పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో నేరుగా ముఖాముఖీగా మాట్లాడుతూ, "మీరు ఏ గ్రూపు చదవాలనుకుంటున్నారు? భవిష్యత్తులో ఏం అవాలని ఆశిస్తున్నారో స్పష్టంగా నిర్ణయించు కొని, అదే లక్ష్యంతో ముందుకు సాగాలి" అంటూ విద్యార్థులను ఉత్తేజపరిచారు.

కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నిస్తూ, స్కూల్‌లో అవసరమైన సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్పందిస్తూ, గ్రౌండ్ లెవలింగ్ చేయాలనీ, క్రీడా పరికరాలు ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, "మీరు చెప్పిన ప్రతీ అంశాన్ని తప్పకుండా పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు. అదనంగా, స్కూలుకు అవసరమైన సదుపాయాల పై నివేదిక సిద్ధం చేసి తాను పరిశీలించేందుకు పంపించాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. ప్రిన్సిపల్ గతంలో అదనపు గదుల కోసం నివేదిక పంపిన విషయాన్ని తెలుపగా, మళ్లీ నోట్ పెట్టాలని సూచిస్తూ, అవసరమైన వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

# కలెక్టర్ మను చౌదరికి టీఎన్‌జీవో సంఘం ఘన స్వాగతం

▸▸ బి. రవి ప్రకాష్ నేతృత్వంలో ఉద్యోగుల బృందం మర్యాదపూర్వకంగా కలయిక



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 18):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరి, ఐ.ఏ.ఎస్. ని తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్‌జీవో) జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఘనంగా సన్మానించారు.

జిల్లాలో నిర్వహణ బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌కు ఉద్యోగుల తరపున బుధవారం సాదర స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా టీఎన్‌జీవో యూనియన్ అధ్యక్షుడు బి. రవి ప్రకాష్, కార్యదర్శి భరత్ కుమార్, కోశాధికారి శేషసాయి గిరికాంత్ నేతృత్వం వహించారు. కొత్తగా నియమితులైన కలెక్టర్‌ను శుభాకాంక్షలతో పలకరిస్తూ, ఉద్యోగుల సంక్షేమం పట్ల నిరంతర చొరవ కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు అశ్విని, అత్తారి, నాగరాజు, వినయ్‌కాంత్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ యూనిట్ నుంచి అధ్యక్షుడు కార్తీక్, కార్యదర్శి కిషోర్, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య,

**టీఎన్జీవోలు కలెక్టర్‌కు ఘనంగా సన్మానం..**

కోశాధికారి లింగాల అక్షయ్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ ఉమాకాంత్, జాయింట్ సెక్రటరీ చంద్రకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీ ప్రసన్న, ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.

# భూ భారతి చట్టంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకం

▸▸ 45 రోజుల శిక్షణ తరగతులు ప్రారంభం

▸▸ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలంటూ సూచించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**శామీర్‌పేట,మేజర్ న్యూస్ జూన్,18):** భూ భారతి చట్టాన్ని ప్రభావవంతంగా అమలు చేయడంలో లైసెన్స్ సర్వేయర్లు కీలక పాత్ర పోషించనున్నారని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి తెలిపారు. శామీర్‌పేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రారంభమైన లైసెన్స్ సర్వేయర్ల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం కానుంది. ఇందులో లైసెన్స్ సర్వేయర్లు నైపుణ్యంతో కూడిన సేవల ద్వారా రైతులకు, ప్రజలకు మేలు చేయాలి" అని తెలిపారు. భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, భూ హక్కులపై అనుభవజ్ఞులైన నిపుణుల చే శిక్షణ ఇవ్వబడుతోందని పేర్కొన్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ శిక్షణ తరగతుల్లో ప్రతి సర్వేయర్ పూర్తి శ్రద్ధ వహించాలని, చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి భవిష్యత్తులో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. "మీరు చేసే పనులు ప్రభుత్వానికి గౌరవాన్ని తెస్తాయి. ప్రజల నమ్మకాన్ని గెలవాలి. భూ భారతి చట్టాన్ని అమలు చేయడంలో మీ పాత్ర ఎంతో విలువైనది" అని అదనపు కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి రెడ్డి, డీఐఓ బలరాం, లైసెన్స్ సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో ఉన్న లైసెన్స్ సర్వేయర్‌లకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్



శిక్షణలో పాల్గొన్న లైసెన్స్ సర్వేయర్ లు

## భూ భారతి చట్టం అమలుతో భూ సమస్యల పరిష్కారం...

▸▸ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**మోమిన్ పెట్, మేజర్ న్యూస్( జూన్17):** భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోమిన్ పేట్ గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి భూ సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. భూ భారతి సదస్సులను పూర్తిస్థాయిలో వినియోగించు కొని తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, నాయకులు సుభాష్ గౌడ్, మహంత్ స్వామి, ఎజాజ్ పటేల్ ,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యం....


▸▸ తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

▸▸ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

బషీరాబాద్,మేజర్‌న్యూస్(జూన్ 18):మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తెలిపారు. బుధవారం బషీరాబాద్ మండల కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ (ఎస్ఆర్‌డిఎస్) ఆధ్వర్యంలో మూడు నెలలు ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న 70 మంది ఎస్సీ మహిళలకు ఆయన చేతుల మీదుగా ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తెలంగాణ అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ఇందిరమ్మ అల్పసంఖ్యాక మహిళ శక్తి – రేవంత్ అన్న భరోసా పథకం ద్వారా 18 మంది ముస్లిం మహిళలకు కుట్టుమిషన్ లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడి బాబు మోజెస్,ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్ అధికారులు, బషీరాబాద్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

# "ఉపాధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ఈ శిక్షణ దోహదం చేస్తుంది" - సారికా నాయిక్

▶▶ మేడ్చల్‌లో గ్రీన్ స్కిల్స్ అకాడమీకి శుభారంభం ▶▶ టీ.ఎన్.ఎస్ - క్యాప్‌జెమినీ భాగస్వామ్యంలో యువతకు పరిశ్రమల అనుగుణ హరిత నైపుణ్యాలు



సంస్థ ప్రధాన భూమిక గూర్చి మాట్లాడుతున్న సారికా నాయిక్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 18):** పేద యువతలో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా హరిత నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ ప్రభుత్వ ఐటీఐలో గ్రీన్ స్కిల్స్ అకాడమీకి మంగళవారం శుభారంభం జరిగింది. టీ.ఎన్.ఎస్ ఇండియా ఫౌండేషన్ మరియు క్యాప్‌జెమినీ సంస్థల భాగస్వామ్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణా వేదిక విద్యుత్ వాహనాలు, సౌర విద్యుత్ రంగాల్లో పరిశీలనాత్మక శిక్షణను అందించనుంది.
ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న క్యాప్‌జెమినీ గ్రూప్ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ చీఫ్ సారికా నాయిక్ మాట్లాడుతూ –"ఉపాధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ఈ శిక్షణ దోహదం చేస్తుంది. స్థిరమైన అభివృద్ధికి గ్రీన్ స్కిల్స్ కీలకం. ఈ అకాడమీ ద్వారా యువతకు అవసరమైన నైపుణ్యాలు అందుబాటులోకి వస్తున్నాయి," అని వివరించారు.
టీ.ఎన్.ఎస్ ఇండియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రూపా బొహ్రా మాట్లాడుతూ –
"ఇది దేశవ్యాప్తంగా మేము ఏర్పాటు చేస్తున్న నాలుగు గ్రీన్ స్కిల్స్ ల్యాబ్లలో ఒకటి. ఇప్పటికే 4,600 మందికి పైగా శిక్షణ ఇచ్చాం. ఈ కేంద్రం పరిశ్రమలకు అనుసంధానమైన నైపుణ్యాలను అందించనుంది," అని చెప్పారు.
ఉపాధి మరియు శిక్షణ శాఖ సంయుక్త డైరెక్టర్ ఎస్.వి.కె. నాగేశ్ మాట్లాడుతూ –
"ఐటీఐ స్థాయిలో పరిశ్రమల భాగస్వామ్యం జరుగుతే యువతకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరిస్తాయి,"అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం లో విద్యార్థుల ప్రాజెక్టుల ప్రదర్శనలు, ల్యాబ్ సందర్శన, ముఖాముఖి చర్చలు నిర్వహించారు.
ఇప్పటికే శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు గ్రీన్ రంగాల్లో ఉద్యోగ అవకాశాల కోసం సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో క్యాప్‌జెమినీ సీఎస్సార్ హెడ్ అనురాగ్ ప్రతాప్, అసోసియేట్ డైరెక్టర్ కీర్తి చతుర్వేది, అల్వాల్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పి. శంకరయ్య, శిక్షణ అధికారి ఎం. గోపాల్ రెడ్డి, రీజనల్ డైరెక్టర్ ఎస్. రాజా, ఐటీఐ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


గ్రీన్ స్కిల్స్ ఆకాడమీని ప్రారంభిస్తున్న సారిక నాయిక్

# అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**21న జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు - డాక్టర్ ఉమా గౌరి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,18):
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరి, అంతాయపల్లిలోని ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయంలో, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవితో కలిసి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీ.ఉమా గౌరి మాట్లాడుతూ, "జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో విస్తృతంగా నిర్వహించాలి. యోగా యొక్క ఆరోగ్య ప్రయోజనాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి," అని పేర్కొన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులు యోగా కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ కార్యక్రమాల పర్యవేక్షకులు డా. శ్రీవల్లి, ఆయుర్వేద సీనియర్ వైద్య అధికారి డా. జంగయ్య, ఆయుర్వేద వైద్య అధికారి డా. శ్రీదేవి, ఆయుర్వేద ఫార్మసిస్ట్ భిక్షపతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎం & హెచ్‌ఓ డా. ఉమా గౌరీ

# చెట్లు, మొక్కలు నాటడానికి ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలి..

▶▶ చెట్ల పెంపకంతో ఎన్నో ప్రయోజనాలు

▶▶ తాండూరు. డి.ఎల్.పీ.ఓ రతన్ సింగ్ వెల్లడి

తాండూరు, మేజర్ న్యూస్(జూన్ 18):వివిధ రకాల చెట్లతోపాటు పలు రకాల మొక్కలు పెంచడానికి ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలి అని తాండూరు డివిజన్ డిఎల్పిఓ, మరియు పెద్దేముల్ మండలం ఇంచార్జీ ఎంపీడీఓ ఐన రతన్ సింగ్ పేర్కొన్నారు.చెట్లు మొక్కలు పెంపకంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని ఆయన వెల్లడించారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఉన్న నర్సరీలల్లో వివిధ రకాల చెట్లు పెంచుతున్నట్లు చెప్పారు.ఎప్పటికప్పుడు నర్సరీలను విజిట్ చేసి తీరుతెన్నులు తెలుసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగానే బుధవారం నాడు పెద్దేముల్ మండలంలోని హన్మాపూర్ గ్రామంతో పాటు జైరాం తండాలో ఉన్న నర్సరీలు,కంపోస్ట్ షెడ్, క్రిమిటోరియంలు,విజిట్ చేసినట్లు చెప్పారు.నర్సరీలను నీట్ గా పెట్టాలి అని సంబందిత సిబ్బందికి ఆదేశించినట్లు రతన్ సింగ్ పేర్కొన్నారు.ఎంపీడీఓ వెంట హన్మాపూర్ గ్రామ పంచాయతీ,కార్యదర్శి నర్సిములు, తదితరులు ఉన్నారు.


నర్సరీని విజిట్ చేసిన ఎంపీడీఓ.

# భూ భారతితోనే సమస్యలు పరిష్కారం

డిప్యూటీ తహసిల్దార్ చాండ్ పాషా...



**దౌల్తాబాద్ మేజర్ న్యూస్.** భూ భారతితోనే భూ సమస్యలు పరిష్కారం జరుగుతుందని ప్రతి రైతు భూ భారతి రైతు సదస్సు లను సద్వినం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ చంద్ చాంద్ పాషా అన్నారు.మండలం లోని చెల్లాపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించగా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులు చేసుకున్న ప్రతి రైతుల సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ మల్లేశం మాజీ జడ్పీటీసీ పకిరప్ప.మాజి సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజు.అల్లపురం రమేష్.హన్మంత్.రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమంకు మరో అడుగు ముందుకు వేసిన బీవీజీ పౌండేషన్...

డాక్టర్ సంపత్ ఆధ్వర్యంలో మరో అడుగు ముందుకు


విద్యార్థులకు వస్తువులు పంపిణీ చేస్తున్న సునీత సంపత్.

తాండూరు, మేజర్ న్యూస్ (జూన్ 18):తాండూరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత మరియు ప్రముఖ డాక్టర్ ఐన సంపత్ కుమార్ కు చెందిన బీ వీ జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో సేవా కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు. ఈ బీవీ జీ ఫౌండే షన్ ఆధ్వర్యంలో తాండూరు ప్రాంతంలో రక్తదానం కార్యక్రమం తో పాటు, ఎవరైనా పేద వారు మృతి చెందితే వారికి ఆర్థిక సహాయం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే బుధవారం నాడు పెద్దేముల్ మండలం లోని వివిధ గిరిజన తాండలాల్లో పేద గిరిజన విద్యార్థులకు బూట్లు, సక్స్, తదితరవస్తువులు అందజేశారు. ఫౌండే షన్ చెర్మన్, మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ ఐన శ్రీమతి సునీత సంపత్ కుమార్ ల చేతుల మీదిగా అందజేశారు.ఈ సందర్భంగా సునీత సంపత్ మాట్లాడుతూ.... పేద ప్రజల కోసం అండగా ఉంటూ తమ ఫౌండే షన్ ముందుకు సాగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నేతలు రియాజ్, శ్రీకాంత్ రెడ్డి, వడ్డే శ్రీనివాస్, శివరాం, రాంశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# పౌన్నాల్‌లో అంధకారం...

▶▶ కొద్దికాలంగా వెలగని వీధి దీపాలు

▶▶ మరమ్మతులు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి



శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్18)టీ మేడ్చల్ జిల్లా మూడు చింతల పల్లి పురపాలక సంఘం పరిధిలోని పొన్నాల్ లో పలు కాలనీ లో కొంత కాలంగా వీధి దీపాలు వెలగక స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రస్తుతం పాలకవర్గం లేకపోవడంతో ఇప్పుడు వాటి నిర్వహణ భాధ్యత గాలిలో దీపంలా తయారయ్యింది. ఇప్పటికైనా సంబంధిత మున్సిపాలిటీ అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మేడ్చల్ రైతులకు రైతు భరోసా ఎందుకు ఇవ్వరు?

- నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా
- "ఛలో కలెక్టరేట్" నినాదంతో రైతుల పిలుపు


ఆందోళనకు సిద్ధమౌతున్న కీసర మండల రైతులు

**కీసర, మేజర్ న్యూస్ (జూన్ 18):** మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్, షామీర్‌పేట, కీసర, ఘట్కేసర్,మేడిపల్లి మండలాల్లోని వేలాది మంది రైతులు రైతు భరోసా పథకం లబ్ధి నుంచి ఇప్పటికీ వెలివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు చింతలపల్లి మండల రైతులకు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం మిగతా మండలాలను పట్టించుకోకపోవడాన్ని వారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.
"ఇది రైతు భరోసా కాదు... ఒక్క మండల భరోసా!" అంటూ రైతులు ఘాటుగా స్పందించారు."మా నియోజకవర్గ రైతులపై సీఎం రేవంత్ రెడ్డిగారికి ఎందుకు ఈ వివక్ష? మేం ఏ తప్పు చేశాం?" అని బుధవారం ప్రశ్నించారు.
పూర్తి నియోజకవర్గాన్ని విస్మరించి, ఒక్క మండలానికే పథకం వర్తింపజేయడంపై తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది."మేం కూడా తెలంగాణ రైతులమే. మాకూ సమాన హక్కులున్నాయి" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో నేడు (గురువారం) ఉదయం 11 గంటలకు మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నాకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు."ఛలో కలెక్టరేట్" నినాదంతో కలెక్టరేట్‌ను చుట్టుముట్టేందుకు రైతులు పిలుపునిచ్చారు."ఈ ప్రభుత్వానికి మేము ఓటు వేశాం. కానీ మాకు న్యాయం జరగట్లేదు. ఇది మొదటి హెచ్చరిక మాత్రమే. పథకం అందే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని రైతులు హెచ్చరించారు.ఈ ఆందోళనకు కీసర రైతు ఐక్యవేదిక నాయకులు రామిడి సంతోష్ రెడ్డి, చర్లపల్లి బలవంత్ రెడ్డి, ముద్దం శివ, ముద్దం మల్లేష్, సుంకరి కృష్ణారెడ్డి, రామిడి ప్రతాప్ రెడ్డి, రామిడి నరసింహారెడ్డి, చెట్టి మధు యాదవ్, కరెంటు బాల్ రెడ్డి, రామిడి పుల్లారెడ్డి తదితరులు మద్దతు తెలిపారు.

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని
# కలిసిన ఆలూరు బిజెపి నేతలు...
### అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీకి విన్నవించిన నేతలు



**చేవెళ్ల, మేజర్‌న్యూస్(జూన్18):** చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బుధవారం ఆలూరు గ్రామ బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎంపీతో ఆలూరు స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపేలా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు.అదే విధంగా ఆలూరు గేటు నుంచి గ్రామం వరకు బీటీ రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఆర్ అండ్ బి డీఈ తో మాట్లాడారు. ఎంపీ ని కలిసిన వారిలో శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమ్మరి కృష్ణ, నాయకులు మధుమోహన్ రెడ్డి, కమ్మరి మోహన్, జంగిలి శ్రీను, సారా వెంకటేష్ లు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
## తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్


అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 18):** భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనతో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు. కొడంగల్ మండలంలోని 18 గ్రామాల్లో అధికారులు నిర్వహించిన రెవెన్యూ సదస్సులపై బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ బీ.విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ అనిత, ఆర్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంట్లోనే మహిళలకు స్వయం ఉపాధి
# కలిపించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది....

- మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతుంది
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి


కుట్టు మెషిన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు.

**తాండూరు ,మేజర్ న్యూస్(జూన్ 18):** ఇంట్లోనే మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటు ముందుకు సాగుతోంది అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.తాండూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం,తాండూరు ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం నాడు తాండూరు టౌన్,తాండూరు, యాలాల,పెద్దేముల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కుట్టు మెషిన్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.ఇంట్లోనే ఉంటూ కుట్టు మెషిన్‌ల ద్వారా మహిళలు ఆదాయం ఆర్జించే విధంగా పని చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మునుముందు కూడా మరిన్ని పథకాలు ప్రవేశ పెట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెత్ ఉల్లా కొత్వాలు,ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్,జిల్లా మైనారిటీ కార్పొరేషన్ పిడి రాజేశ్వరి,మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు దారాసింగ్, బాల్ రెడ్డి,అబ్దుల్ రవూఫ్,అబిబ్ లాలా తోపాటు మాజీ కౌన్సిలర్లు నీరజ బాల్ రెడ్డి,రాము,ప్రవీణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలను ఓటు బ్యాంకుగా
# వాడుకుంటున్న రాజకీయ పార్టీలు

- మంత్రి వర్గంలో ముస్లిం ప్రాతినిధ్యం లేకపోవడం సరైంది కాదు
- మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మొహ్మద్ వసీమ్



**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 18) :** రాజకీయ పార్టీలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని, వారి అభ్యున్నతికి చేసిందేమి లేదని మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట వర్కింగ్ ప్రసిడెంట్ మొహ్మద్ వసీమ్ ఆరోపించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తామంటూ వారి ఓట్లు తీసుకుంటున్నారే తప్ప.. ఒరిగిందేమి లేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణలో ముస్లిం ప్రాతినిధ్యాన్ని పక్కకు పెట్టిందని ఆరోపించారు. కర్నాటక రాష్ట్రంలో ముస్లిం ప్రాతినిధ్యాన్ని గౌరవిస్తూ ముగ్గురు ముస్లిం నేతలను మంత్రి వర్గంలో తీసుకుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో ఒక్కరికీ కూడా మంత్రి పదవీ ఇవ్వలేదన్నారు. 2023 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయంలో ముస్లింల మద్దతు కీలకమైందన్నారు. మంత్రి వర్గంలో ముస్లిం ప్రాతినిధ్యం కల్పించి రాజ్యాంగ స్ఫూర్తిని చాటాలని డిమాండ్ చేశారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది...

- మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వం
- రైతు భరోసా నిధులు విడుదలతో రైతుల్లో సంతోషం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని



కంది విత్తనాలు పంపిణీ చెస్తున్న ఎమ్మెల్యే.

**తాండూరు, మేజర్ న్యూస్ (జూన్ 18):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తూ ముందుకు సాగుతుంది అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అన్నీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది అని అన్నారు.మూడు రోజుల నుండి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు సంతోషంగా ఉన్నారు అని పేర్కొన్నారు.
తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నాడు రైతులకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రైతులకు అండగా ఉండే ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారసింగ్, తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, యాలల, బషీరాబాద్, మండలాల సొసైటీ చెర్మన్స్ సురేందర్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నేతలు పెద్దేముల్ మండలం కు చెందిన ఉప్పరి మల్లేశం,నర్సిరెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.